ఈనాడు
epaper.eenadu.net

# ర్యాపిడో యాప్ నుంచి మెట్రోరైలు టికెట్లు

ఈనాడు, హైదరాబాద్: మెట్రో రైలు టికెట్లను బైక్, ఆటో, క్యాబ్ ట్యాక్సీ అగ్రిగేటర్ ర్యాపిడో యాప్ నుంచి కూడా తీసుకోవచ్చునని ఆ సంస్థ తెలిపింది. స్టేషన్‌కు చేరుకోక ముందే యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చునని వెల్లడించింది. కనీసం 15 శాతం మెట్రో టికెట్లను ర్యాపిడో యాప్ ద్వారా కొనుగోలు చేస్తారని అంచనా వేస్తున్నట్లు ఆ సంస్థ సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి తెలిపారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీకి ర్యాపిడో భాగస్వామ్యం దోహదం చేస్తుందని హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి అన్నారు. ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ ఎండీ, సీఈవో కేవీబీరెడ్డి పాల్గొన్నారు.



ర్యాపిడో యాప్ నుంచి మెట్రోరైలు టికెట్లు బుక్ చేసుకునే విధానాన్ని ప్రారంభిస్తున్న కేవీబీరెడ్డి, పవన్ గుంటుపల్లి, ఇరు సంస్థల ప్రతినిధులు

Date : 21/07/2024 EditionName : GREATER HYDERABAD PageNo :